BHARATH SAMACHAR DIGITAL

7, డిసెంబర్ 2025, ఆదివారం

భారత్ సమాచార్

‘అంబేద్కర్ జీవితం ఆదర్శనీయం’



భారత్ సమాచార్, ప్రకాశం జిల్లా: భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంఛార్జి దద్దాల నారాయణ యాదవ్ ఘనంగా నివాళులర్పించారు. శనివారం కనిగిరి టౌన్ ఒంగోలు బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి ఆయన పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ దేశం కోసం చేసిన సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు, దళితుల సామాజిక హక్కుల సాధన కోసం ఆయన పోరాడారని, వివక్షతను అంతమొందించేందుకు రాజ్యాంగాన్ని ఆయుధంగా ఉపయోగించారని తెలిపారు.

© 2025 Bharath Samachar